ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :177 బుధవారం ఏప్రిల్ 22 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH




✦సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడాలి భాస్కర్ రావు రమణమ్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు..

✦మరో వసంతం నిండిన అనుబంధం సుఖసంతోషాలతో సాగాలి అనునిత్యం, ఎందరికో ఆదర్శమైన అన్యోన్య దాంపత్యం, సాగిపోవాలి..

✦ కలకాలం ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మీరు మరెన్నో జరుపుకోవాలని భార్య భర్తల అపురూప బంధానికి ఆదర్శ దాపత్యానికి నిలువెత్తు రూపం సీతారామచంద్రదు..

✦నేడు భాస్కరరావు రమణమ్మ సాక్షాత్తు సీతారామ లాంటి పుణ్య దంపతులు

✦ఎన్ని సంవత్సరాలు గడిచిన చెదరని మీ అనుబంధం ఇలాగే ఉండాలి అనునిత్యం సుఖసంతోషాలతో సాగిపోవాలి

## కొడాలి భాస్కరరావు రమణమ్మ దంపతులకు

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడాలి భాస్కర్ రావు రమణమ్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపినవారు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, కల్లూరు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మూడు ముళ్ళతో ఒకటైన మీరు మూడు కాలాలపాటు చిలక గోరింకల్లా ఎప్పుడు సంతోషంగా కలిసిమెలిసి జీవించాలని మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మీ దాపత్యం సుఖ సంతోషాలతో నిండిపోవాలని ఆ భగవంతుని మనసారా కోరుకుంటున్నాం. సంసారం అంటే కలిసి ఉండటమే కాదు కష్టాలే వచ్చిన కన్నీరు వచ్చిన ఒకరిని ఒకరు అర్థం చేసుకొని చివరి వరకు తోడు వీడకుండా ఉండటం సంవత్సరాలు గడిచిన చెదరని మీ అనుబంధం ఇలాగే ఉండాలి ఆదర్శప్రాయంగా నిలవాలి మీ జంట సంవత్సరాలు గడిచిన చెదరని మీ అనుబంధం ఇలాగే కలకాలం సాగాలని మరో వసంతం నిండిన అనుబంధం సుఖసంతోషాలతో సాగాలి అనునిత్యం, ఎందరికో ఆదర్శమైన అన్యోన్య దాంపత్యం, సాగిపోవాలి కలకాలం ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మీరు మరెన్నో జరుపుకోవాలని జీవితంలో అతి ముఖ్యమైన రోజు ఈ పెళ్లి రోజు , జీవితం ఒక కొత్త మలుపు తిరిగిన రోజు మనసు నిండా మధురమైన ఊహలు వాటికి ఒక రూపం వచ్చిన రోజు అయినా మనసు సీతారామ చంద్రుడు నేడు భాస్కర్ రావుబిరమణమ్మ సాక్షాత్తు సీతారామ లాంటి పుణ్య దంపతులు మీ అనుబంధం ఇలాగే కలకాలం సాగాలని కోరుకుంటూ మా ప్రజా ప్రతినిధి పత్రిక టీవీ ఛానల్ తరపున కొడాలి భాస్కరరావు రమణమ్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు.



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :177 బుధవారం ఏప్రిల్ 22 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## సైబర్ నేరాలపై కట్టడి...



**- బ్యాంకింగ్ వ్యవస్థలో సంస్కరణలకు సజ్జనార్ సూచనలు**

**- మ్యూల్ అకౌంట్లపై కఠిన చర్యలకు ప్రతిపాదనలు**

**- ఆర్బీఐకు కీలక లేఖ.. కేవైసీ లోపాలపై ఆందోళన**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

హైదరాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): సైబర్ నేరాల పెరుగుదలను అరికట్టేందుకు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వి సి సజ్జనార్ కీలక సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న సంఘటిత సైబర్ ముఠాలను అణిచివేయాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో మార్పులు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు విపులమైన లేఖ రాశారు. ఈ లేఖలో ముఖ్యంగా 'మ్యూల్ అకౌంట్లు' సైబర్ మోసాల కేంద్రంగా మారుతున్నాయని ఆయన వివరించారు. అమాయకుల పేర్లపై అకౌంట్లు తెరచి వాటిని నేరాలకు ఉపయోగిస్తున్న సంఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్' దర్యాప్తులో ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. బ్యాంకుల్లో కేవైసీ ధృవీకరణలో ఉన్న లోపాలు, శాఖ స్థాయిలో జరుగుతున్న నిర్లక్ష్యం వల్లే ఈ సమస్యలు తీవ్రతరమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల అన్ని వాణిజ్య బ్యాంకులకు ఆర్బీఐ కఠిన మార్గదర్శకాలు జారీ చేయాలని, శాఖ స్థాయి అధికారుల బాధ్యతను నిర్ధారించాలని సూచించారు. కొన్ని సందర్భాల్లో బ్యాంకు సిబ్బందే సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కవుతున్నారని ఆయన ఆరోపించారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ శాఖలో జరిగిన ఘటనను ఉదాహరణగా చూపుతూ, ఉద్యోగి సహచరుల వివరాలను దుర్వినియోగం చేసి మ్యూల్ అకౌంట్లు సృష్టించినట్లు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆర్బీఐ, బ్యాంకులు, పోలీసుల మధ్య సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని సజ్జనార్ ప్రతిపాదించారు. అనుమానాస్పద లావాదేవీలను తక్షణమే గుర్తించేందుకు ఆధునిక సాంకేతికతను బ్యాంకులు ఉపయోగించాలన్నారు. ఇక ప్రజలకు కూడా ఆయన కీలక సూచనలు చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే భారీ లాభాల వాగ్దానాలను నమ్మవద్దని హెచ్చరించారు. ఎలాంటి చట్ట అమలు సంస్థలు వీడియో కాల్ ద్వారా విచారణ చేయవని, డబ్బులు అడగవని స్పష్టం చేశారు. బ్యాంక్ ఖాతాలను కమీషన్ కోసం అద్దెకు ఇవ్వడం చట్ట విరుద్ధమని, అలా చేసినవారే నేరాలకు బాధ్యులవుతారని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. సమయానికి స్పందిస్తే నష్టాన్ని తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ రాజుకున్న హింసాగ్ని

**●అట్టుడుకుతున్న లోయ, కొండ ప్రాంతాలు**

**●రెండు ప్రధాన సంఘాల బంద్ పిలుపుతో స్తంభించిన జనజీవనం**

**●పసిబిడ్డల మృతి కాన్వాయ్‌పై దాడులతో మిన్నంటిన నిరసనలు**

**●ఎన్ఐఏ దర్యాప్తునకు ఆదేశించిన ప్రభుత్వం..**

**●శాంతిభద్రతలపై ఆందోళన**





ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న వరుస హింసాత్మక ఘటనలతో పరిస్థితులు మరోసారి అత్యంత ఉద్రిక్తంగా మారాయి. ఇటీవల జరిగిన బాంబు పేలుళ్ల మిలిటెంట్ల దాడులను నిరసిస్తూ రెండు ప్రధాన సామాజిక సంఘాలు బంద్‌కు పిలుపునివ్వడంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఇంఫాల్ లోయతో పాటు కొండ ప్రాంతాల్లోని విద్యాసంస్థలు, కార్యాలయాలు వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోవడంతో వీధులన్నీ నిర్మానుష్యంగా మారాయి. నిరసనకారులు పలు చోట్ల ధర్నాలు నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేయడంతో రాష్ట్రంలో భయానక వాతావరణం నెలకొంది. ముఖ్యంగా బిష్ణుపూర్ జిల్లాలో ఏప్రిల్ 7వ తేదీన చోటుచేసుకున్న ఘోర బాంబు పేలుడు ఘటన రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలచివేసింది. గాఢ నిద్రలో ఉన్న ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల పసికందు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ అమానుష ఘటనకు నిరసనగా 'మైరా పైబీలు' అనే మహిళా సంఘం ఐదు రోజుల పాటు ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ నిరసనల క్రమంలో సీఆర్పీఎఫ్ క్యాంపుపై జరిగిన దాడి ఆ తర్వాతి కాల్పుల్లో ముగ్గురు పౌరులు మరణించడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. పసిబిడ్డల మృతి పట్ల బాధ్యులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు కొండ ప్రాంతాల్లో ఉగ్రవాదుల అరాచకాలు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 18న ఉఖ్రుల్ జిల్లాలో పౌరుల కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని మిలిటెంట్లు జరిపిన కాల్పుల్లో ఒక మాజీ సైనికోద్యోగితో సహా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ యునైటెడ్ నాగ కౌన్సిల్ మూడు రోజుల సంపూర్ణ బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో పర్వత ప్రాంతాల్లో సైతం నిరసన జ్వాలలు ఎగసిపడుతున్నాయి. అమాయక పౌరులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోందని స్థానిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. వరుసగా జరుగుతున్న ఈ రక్తపాతం రాష్ట్రంలో సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న ఈ హింసాత్మక పరిస్థితులపై న్యాయవాదుల సంఘాలు కూడా స్పందించాయి. బాధ్యులను పట్టుకోవడానికి వెంటనే కూంబింగ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని, అలాగే కాల్పుల ఘటనలపై నిష్పక్షపాతంగా న్యాయ విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రధాన హింసాత్మక కేసులను జాతీయ దర్యాప్తు సంస్థ కు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర బలగాల సమన్వయంతో శాంతి భద్రతలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు వెల్లడించారు. మణిపూర్ సంక్షోభంపై రాజకీయ విమర్శలు కూడా మొదలయ్యాయి. రాష్ట్రంలో కేంద్రంలో శాంతిని నెలకొల్పడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. తక్షణమే శాంతి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, హింసలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేసింది. అదనపు భద్రతా బలగాలను మోహరించి, ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలని విపక్షాలు సూచించాయి. ప్రస్తుతం మణిపూర్ అంతటా హై అలర్ట్ ప్రకటించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## ఈ నెల 27న బీఆర్ఎస్ ప్రత్యేక సమావేశం



**- కేసీఆర్ అధ్యక్షతన రజతోత్సవాల ముగింపు సభ**

**- సంస్థాగత నిర్మాణం, సభ్యత్వాలపై కీలక చర్చలు**

**- పార్టీ ప్రముఖులకు ఆహ్వానం**

హైదరాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): భారత రాష్ట్ర సమితి ఈ నెల 27న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. పార్టీ రజతోత్సవ సంబురాల ముగింపు సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని సమాచారం. ఈ సమావేశంలో ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వాల పునరుద్ధరణ, బలోపేతంపై విస్తృతంగా చర్చించనున్నారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన ఆదాయపు పన్ను ఉన్నతాధికారులు

**- జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాదపూర్వక భేటీ**

**- కొత్తగా నియమితులైన ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పరిచయం**

**- పరిపాలన అంశాలపై చర్చ**



హైదరాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిను జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్ బత్తినితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బత్తిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిశారు. కొత్త బాధ్యతల నేపథ్యంలో అధికారిక పరిచయ సమావేశంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ కార్యకలాపాలు, పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రాల్లో ఆదాయపు పన్ను నిర్వహణ, పన్ను చెల్లింపుల వ్యవస్థ, ప్రజలకు అందించే సేవలపై అధికారులు వివరాలు అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

## కేసీఆర్‌పై అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు



**-రైతుల సమస్యలపై ఆందోళన**

**-బీఆర్ఎస్ భవిష్యత్తుపై విమర్శలు**

**-కుటుంబ నేతలపైనే ఆరోపణలు**

**-పసుపు రైతులకు మద్దతు ధరపై హామీ**

నిజామాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తన కళ్లతోనే బీఆర్ఎస్ అంతమవడం చూడాలని తాము కోరుకుంటున్నామని, అది త్వరలోనే జరుగుతుందని అన్నారు. కేసీఆర్‌ను ఇతరుల కంటే ఎక్కువగా ఆయన కుటుంబ సభ్యులే ఇబ్బందులకు గురి చేస్తున్నారని అర్వింద్ ఆరోపించారు. ముఖ్యంగా కేటీఆర్, కవిత కల్వకుంట్ల, హరీశ్ రావుల పేర్లు ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. కేటీఆర్, కవితలను బయటకు పంపిస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా అర్వింద్ తన అభిప్రాయాలు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలన తర్వాత కూడా పరిస్థితులు మెరుగుపడలేదని, ప్రజలు ఇంకా

2


మన ప్రజాప్రతినిధి దినపత్రిక

బుధవారం ఏప్రిల్ 22 2026



# ముఖ్యమంత్రి ని కలిసిన ఆదాయపు పన్ను ఉన్నతాధికారులు

మెదటి పేజీ తరువాయి



కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు కూడా పరిపాలనలో సమన్వయం కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు సులభతరం చేసే విధానాలను అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ భేటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వంతో ఆదాయపు పన్ను శాఖ మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి పరస్పర సమావేశాలు కొనసాగుతాయని తెలిపారు

# కేసీఆర్‌పై అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు

మెదటి పేజీ తరువాయి



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలపై మాట్లాడిన అర్వింద్, కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొన్నాయని, రైతుల పంటలకు సరైన ధర లభించడం లేదని విమర్శించారు. పసుపు రైతులకు సంబంధించి ఆయన కీలక హామీ ఇచ్చారు. తాను రాజకీయాల నుంచి తప్పుకునే లోపు పసుపు పంటకు క్వింటాల్‌కు రూ.30 వేల మద్దతు ధర వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. రైతుల గోడును వినే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదని అర్వింద్ వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# తమిళనాడులో ప్రచార యాత్రలో భట్టి విక్రమార్క

**-ఐక్యతకు ప్రజల మద్దతు ఉందని వ్యాఖ్యలు**

**-షోలింగూర్ నియోజకవర్గంలో గ్రామాల పర్యటన**

**-అభివృద్ధి ప్రయాణం కొనసాగించాలన్న ప్రజల సంకల్పం**

**-ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు**



షోలింగూర్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాణిపేట్ జిల్లాలోని షోలింగూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా ప్రజలను కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడిన భట్టి విక్రమార్క, అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించాలనే బలమైన సంకల్పం ప్రజల్లో కనిపించిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధికి ప్రజలు మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. షోలింగూర్ ప్రాంతంలోని పలు గ్రామాల్లో ప్రజలను కలిసిన సందర్భంగా, సామరస్యానికి ప్రజలు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. విభజన కంటే ఐక్యతను ఎంచుకుంటున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచి సంకేతమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సమగ్ర అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, సమాన అవకాశాల కోసం కృషి చేసే నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలంటే ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు మరింత అభివృద్ధి, సమగ్రత వైపు అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఐక్యత, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ నిర్ణయం తీసుకోవాలని ఓటర్లకు సూచించారు.

# ఉపాధి హామీ పథకంపై జగన్ తీవ్ర విమర్శలు

**-గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆందోళన**

**-ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో నిర్లక్ష్యం అంటూ ఆరోపణలు**

**-గ్రామీణ కొనుగోలు శక్తి పడిపోయిందని వ్యాఖ్యలు**

**-ప్రభుత్వం ప్రాధాన్యతలు మార్చుకోవాలని డిమాండ్**



అమరావతి, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా నిలిచే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ పథకం సరైన విధంగా అమలు కాకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఈ పథకం ప్రధాన పాత్ర పోషిస్తుందని జగన్ పేర్కొన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ఈ పథకం అమలులో దేశంలో అగ్రగామిగా నిలిచిందని, లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత టీడీపీ కూటమి పాలనలో ఈ పథకం పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన విమర్శించారు. లేబర్ బడ్జెట్ ఆమోదం, పథకం కింద పని చేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని ప్రమాణాల్లోనూ గణనీయమైన తగ్గుదల చోటుచేసుకుందని జగన్ వివరించారు. ఈ తగ్గుదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నగదు ప్రవాహం తగ్గిపోయి, స్థానిక ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోందని అన్నారు. రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ కొనుగోలు శక్తి పడిపోవడం వల్ల రాష్ట్ర స్థాయి ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతోందని జగన్ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా ఆయన చెప్పారు. వినియోగం తగ్గిపోవడం వల్ల వ్యాపార రంగం కూడా మందగించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కంటే ఇతర అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టుతోందని జగన్ ఆరోపించారు. అవినీతి, సంపద సేకరణపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడంతో ప్రజల సమస్యలు పక్కన పడుతున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రజల ఇబ్బందులు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే తన ప్రాధాన్యతలను మార్చుకోవాలని జగన్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం

# ఈ నెల 27న బీఆర్ఎస్ ప్రత్యేక సమావేశం

మెదటి పేజీ తరువాయి



రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా వ్యూహాలు రూపొందించే అవకాశం ఉంది. రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ ఎన్నికల వ్యూహాలపై కూడా నాయకత్వం కీలక మార్గదర్శకాలు ఇవ్వనుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ కార్యకర్తలను చైతన్యపరిచే కార్యక్రమాలకు కూడా రూపకల్పన చేసే అవకాశముంది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆహ్వానించబడ్డారు. విస్తృత స్థాయిలో నాయకులు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. రాబోయే రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం కీలకంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ భవిష్యత్ దిశను నిర్దేశించే నిర్ణయాలు వెలువడే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

# వడ్డెరుల అభివృద్ధికి ప్రభుత్వం అండ

**✦మంత్రి కోమటిరెడ్డి హామీ**

**✦నల్లగొండలో అఖిలభారత వడ్డెర సంఘం సమావేశం**

**✦పెండింగ్ బిల్లుల విడుదలపై వివరాలు**

**✦నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పిస్తామని భరోసా**



నల్లగొండ, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్‌లో జరిగిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులతో మమేకమై వారి సమస్యలు, అభ్యర్థనలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వడ్డెర సమాజం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కష్టజీవులైన వడ్డెర సోదరుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెరులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. వచ్చే నెలలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో వడ్డెరులకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వడ్డెరుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే బాధ్యత తనదేనని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వడ్డెర సంఘం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. వడ్డెర సమాజ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ఫలితం తర్వాతే స్పష్టత

**-విజయ్ రాజకీయ ప్రవేశంపై చంద్రబాబు స్పందన**

**-చెన్నైలో మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు**

**-కొత్త పార్టీపై వ్యాఖ్యానించడాన్ని నిరాకరించిన ముఖ్యమంత్రి**

**-విజయ్ రాజకీయ భవిష్యత్తుపై ఉత్కంఠ కొనసాగింపు**



చెన్నై, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలు కొనసాగించారు. ఈ సందర్భంగా చెన్నైలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్తో కలిసి పాల్గొని రాష్ట్ర, జాతీయ రాజకీయ పరిణామాలపై స్పందించారు. ఈ సమావేశంలో మీడియా ప్రతినిధులు కోలీవుడ్ ప్రముఖ నటుడు విజయ్ ఇటీవల రాజకీయాల్లోకి ప్రవేశించి ఏర్పాటు చేసిన పార్టీ గురించి ప్రశ్నించారు. దీనికి స్పందించిన చంద్రబాబు, రాజకీయాల్లో కొత్తగా అడుగుపెట్టిన నాయకుడి భవిష్యత్తు గురించి ఇప్పుడే అంచనా వేయడం కష్టమని స్పష్టం చేశారు. విజయ్ స్థాపించిన పార్టీపై తానేమీ వ్యాఖ్యానించలేనని, అది పూర్తిగా కొత్త రాజకీయ ప్రయోగమని పేర్కొన్నారు. ప్రజలు ఎలా స్పందిస్తారో ఎన్నికల ఫలితాల తర్వాతే స్పష్టత వస్తుందని అన్నారు. రాజకీయాల్లో ప్రజల తీర్పే తుది నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తమిళనాడులో తమిళగ వెట్రి కళగం పార్టీ చర్చనీయాంశంగా మారింది. విజయ్ ఎలాంటి కూటములు లేకుండా స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. ఇది సాంప్రదాయ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడు రాజకీయాల్లో ఇప్పటివరకు ప్రధానంగా ఉన్న శక్తులకు భిన్నంగా కొత్త ప్రత్యామ్నాయం అందించాలనే లక్ష్యంతో విజయ్ ముందుకు వస్తున్నారు. సినీ రంగంలో ఉన్న ప్రజాదరణ రాజకీయాల్లో ఎంతవరకు ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. చంద్రబాబు వ్యాఖ్యలు ఈ నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొత్త రాజకీయ పార్టీల ఎదుగుదలపై ఆయన జాగ్రత్తగా స్పందించడం గమనార్హం. ఎన్నికల ఫలితాలే విజయ్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తాయని ఆయన పరోక్షంగా సూచించినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మొత్తంగా తమిళనాడు ఎన్నికలు ఈసారి మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. ఒకవైపు సాంప్రదాయ పార్టీల మధ్య పోటీ ఉండగా, మరోవైపు కొత్త పార్టీ ప్రవేశంతో పోటీ తీరులో మార్పులు రావచ్చని అంచనా వేస్తున్నారు. ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# తమిళనాడులో ఎన్నికల కట్టుదిట్టం.. రూ.1200 కోట్ల సీజ్



**-పోలింగ్‌కు ముందు భారీ తనిఖీలు**

**-నగదు, బంగారం, మద్యం స్వాధీనం**

**-సున్నిత కేంద్రాల్లో కఠిన భద్రత ఏర్పాట్లు**

చెన్నై, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అధికారులు తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు. ఏప్రిల్ 23న జరగనున్న పోలింగ్‌కు ముందు రాష్ట్రవ్యాప్తంగా భారీగా నగదు, బంగారం, మద్యం, మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు పట్టుబడిన సొమ్ము, వస్తువుల మొత్తం విలువ రూ.1200 కోట్లు దాటిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎన్నికల పర్యవేక్షణ బృందాలు నేరుగా రూ.500 కోట్లకు పైగా విలువైన నగదు, వస్తువులను సీజ్ చేయగా, మిగతా మొత్తాన్ని ఆదాయపు పన్ను శాఖ సహా ఇతర అమలు సంస్థలు సోదాల్లో స్వాధీనం చేసుకున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన మద్యం, నిషేధిత పదార్థాలు, ఇతర ఉచితాల పంపిణీపై ఫిర్యాదులు రావడంతో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి సుమారు వంద కేసులు నమోదు చేశారు.జిల్లాల వారీగా పరిశీలిస్తే తిరువళ్లూరులో అత్యధికంగా సొమ్ము పట్టుబడగా, తరువాత చెన్నై ప్రాంతం నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 95 శాతానికి పైగా ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందని అధికారులు తెలిపారు. మొత్తం 234 నియోజకవర్గాల్లో 105 నియోజకవర్గాలను ఎన్నికల వ్యయ పరంగా సున్నితమైనవిగా గుర్తించారు. మొత్తం 5,938 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి అక్కడ అదనపు భద్రతను ఏర్పాటు చేశారు. ఇప్పటికే 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు కలిపి రెండు లక్షల మందికి పైగా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర సాయుధ బలగాలను కూడా మోహరించామని ఎన్నికల అధికారులు తెలిపారు.

# ఎంపీ నిధులతో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



మనప్రజప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 21 :మెదక్ జిల్లా చేగుంట మండలం పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కేటాయించిన నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. గ్రామంలో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ తన నిధుల నుండి 4 లక్షల రూపాయలను మంజూరు చేయగా, ఆ నిధులతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండమైన నవీన్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు సతీష్ గౌడ్, మాధవరెడ్డి, కొమ్ము ఎల్లం, ఎగ్గడి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లు దుకాణం లో తాగి గుడువా, వ్యక్తి మృతి





మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా ఏప్రిల్ 21: కల్లు దుకాణంలో గొడవపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మసాయిపేట్ మండల కేంద్రం లో చోటుచేసుకుంది, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం,పట్టణనికి చెందిన గుడ్డి దశరత్ (49), అదే గ్రామానికి చెందిన వడ్డే నగేష్, అతని అనుచరులు వడ్డే శ్రీకాంత్, వడ్డే దుర్గ స్వామి వడ్డే సందీప్, కలిసి కళ్ళు దుకాణంలో గొడవ పడగా ,గుడ్డి దశరథ్ (49)ను వడ్డే శ్రీకాంత్ మధ్యలో వచ్చి, తాగిన మైకంలో పక్కనే ఉన్న పెద్ద రౌతుతో దశరత్ తలపై కొట్టాగా, అతను స్పృహ తప్పి పడిపోవడంతో, విషయం తెలుసుకున్న అతని తమ్ముడు రమేష్ దశరత్ తీవ్ర గాయాలతో ఉండగా చనిపోలేదని గ్రహించి గ్రామస్తులుసహాయం తో 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయారు,విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చేతన్య కుమార్ రెడ్డి సంఘటన చేరుకొని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలాన్ని పరిశీలించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాసాయిపేట్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన కల్లు దుకాణంలో గొడవపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన విషయం తెలుసుకొని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజా గౌడ్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేసులో ఇప్పటికే నలుగురు అనుమానితులను అదుపులో తీసుకున్నట్టు , హత్యకు గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతుడి తమ్ముడు గుడ్డి సిద్ధి రమేష్ ఫిర్యాదు మెరుపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు

# ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన



మనప్రజప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 21: మెదక్ జిల్లా, చేగుంట మండలం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని వడియారం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు బీపీ, షుగర్, జ్వరం వంటి సాధారణ పరీక్షలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చికిత్స అందించారు. అనంతరం టీబీ నిర్మూలన, ఎండదెబ్బ, తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల కలిగే ప్రమాదకర పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు. సరైన సమయంలో భోజనం చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, జీవనశైలిలో మార్పుల ద్వారా వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శ్రవణ్, సభా నదీమ్, సీహెచ్ఓలు అనుసిద్దిన్, సంపతి, ఏఎన్ఎంలు అనసూయ, మంజుల, పద్మ, భాగ్య, ఆశా వర్కర్లు భూదేవి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 21:ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని చేగుంట మండల విద్యాధికారి నీరజ  అన్నారు. మండల పరిధి లోని చిన్న శివనూర్ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడిగా గా పనిచేసిన బత్తుల రాములు మంగళవారం రిటైర్డ్అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి తో కలిసి వారు మాట్లాడుతూ. పాఠశాలలో విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతూ, వారి ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకునేలా చేసిన బత్తుల రాములు కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయనశేషజీవితం ప్రశాంతమైన వాతావరణంలో గడవాలని,ఆయూరారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వామి గౌడ్, ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్,చేగుంట మండల పిఆర్టియు టి ఎస్ అధ్యక్షులు గజగట్ల నాగరాజు, టీఆర్టిఎఫ్ అధ్యక్షులు జగన్ లాల్, యూటీఎఫ్ అధ్యక్షులు బాలపోచయ్య, ఎస్టియు ప్రధానకార్యదర్శి మనోహర్,  తపస్ అధ్యక్షులు వెంకటేష్,టిపిటీఫ్ అధ్యక్షులు నర్సింగ రావు,ఎస్జీటీయూ అధ్యక్షులు గొౌరె మల్లిఖార్జున్,రాష్ట్ర నాయకులు వెంకట్రామిరెడ్డి,ప్రభాకర్, పిన్నం శ్రీనివాస్,శంకర్, కొండల్ రెడ్డి, విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, చల్లా లక్ష్మణ్ ,జిల్లా నాయకులు చల్లా రామకృష్ణ, పాండు,నగేష్, రాజశేఖర్,తిరుపతి,కృష్ణమూర్తి, గోపాల్, వివిధ గ్రామాల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన పారదర్శకంగా నిర్వహించాలి

## జనగణన  తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ భారతి హోలీ కేరి



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 21: చేగుంట మండలంలోని వడియారం లో జనగణ శిక్షణ ముగింపు కార్యక్రమానికి జన గణన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ భారతి హోలీ కేరి, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా  జనగణన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్  భారతి హోలీ కేరి  మాట్లాడుతూ  జనగణన పారదర్శకంగా నిర్వహించాలని, జనగణలో అన్ని విషయాలు వచ్చే విధంగా చూడాలని, ఎనిమరేటర్స్, సూపర్వైజర్స్  ఇచ్చే సమాచారము రాబోయే తరాలకు చాలా ఉపయోగపడుతుందని, ప్రజలిచ్చే సమాచారానికి సంక్షేమ పథకాలకు సంబంధం లేదని, ఖచ్చితమైన సమాచారాన్ని  సేకరించే విధంగా ప్రయత్నించాలని, ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హౌస్ లిస్టింగ్ పైన సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, చేగుంట తాసిల్దార్  శివప్రసాద్, ఏ ఎస్ ఓ  భూమేష్, ఫీల్డ్ ట్రేనర్స్ చల్లా లక్ష్మణ్, జంగం మల్లేశం, ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

బుధవారం ఏప్రిల్ 22 2026



# తెలంగాణలో ఆర్టీసీ సమ్మె సైరన్

-అర్ధరాత్రి నుంచి స్తంభించనున్న రవాణా వ్యవస్థ

-సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ

-చర్చల విఫలం

-బుధవారం ఉదయం నుంచే నిలిచిపోనున్న బస్సులు

-ప్రభుత్వం అప్రమత్తం -

ప్రయాణికుల ఇబ్బందులపై ఆందోళన



హైదరాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఆర్టీసీ) కార్మికులు మరోసారి సమ్మె బాట పట్టారు. ఏళ్లుగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న పలు డిమాండ్ల సాధన కోసం నేడు అర్ధరాత్రి నుంచే సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేయడం, గతంలో రద్దయిన కార్మిక సంఘాలను పునరుద్ధరించడం, రెండో వేతన సవరణ (పీఆర్సీ) అమలు విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలనే ప్రధాన డిమాండ్లతో కార్మికులు ఈ నిరసనకు దిగుతున్నారు. ఈసారి ఈదురు వెంకన్న, థామస్ రెడ్డి నేతృత్వంలోని జేఏసీతో పాటు గతంలో భిన్న ధృవాలుగా ఉన్న అశ్వత్థామరెడ్డి వర్గం కూడా మద్దతు తెలపడం గమనార్హం.ఈ సమ్మె ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 60 లక్షల మంది ప్రయాణికులపై పడనుంది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజూ ఉచితంగా ప్రయాణించే 35 లక్షల మంది మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) సహా అన్ని ప్రధాన సంఘాలు ఈ పోరాటానికి సంఘీభావం తెలపడంతో, రాష్ట్రంలోని దాదాపు 10 వేల బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డితో జేఏసీ నేతలు జరిపిన చర్చలు ఫలించకపోవడంతోనే ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు హనుమంతు ముదిరాజ్ స్పష్టం చేశారు.



బుధవారం మొదటి షిఫ్ట్ నుంచే కార్మికులు విధులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు.సమ్మె సైరన్ మోగడంతో అప్రమత్తమైన ప్రభుత్వం నివారణా చర్యలు చేపట్టింది. సోమవారం కాళేశ్వరం పర్యటనలో ఉన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై స్పందిస్తూ, ఆర్టీసీ సామాన్య ప్రజల జీవనరేఖ అని, దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగిపోనివ్వబోమని పునరుద్ఘాటించారు. కార్మికుల మెజారిటీ డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్న ఆయన, విలీనం యూనియన్ల పునరుద్ధరణ వంటి సున్నితమైన అంశాలపై ఉన్నత స్థాయి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సమ్మెను నివారించేందుకు మంత్రి ఇప్పటికే ఆర్టీసీ ఎండీ ఇతర ఉన్నతాధికారులతో తన నివాసంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.మరోవైపు, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా సమ్మెను నీరుగార్చాలని చూస్తే సహించేది లేదని కార్మిక నేతలు హెచ్చరిస్తున్నారు. ప్రైవేట్ సిబ్బందిని రంగంలోకి దించి బస్సులు నడపాలని చూస్తే గతంలో జరిగిన 'సకల జనుల సమ్మె' తరహాలోనే అడ్డుకుంటామని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న హెచ్చరించారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల నడుమ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన చెన్నై పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే జేఏసీ నేతలతో మరో దఫా చర్చలు జరిపే అవకాశం ఉంది. ప్రభుత్వ వర్గాల నుంచి వచ్చే చివరి నిమిషం ప్రతిపాదనల కోసం కార్మికులు వేచి చూస్తున్నప్పటికీ, ప్రస్తుతానికి సమ్మెకు సిద్ధమనే సంకేతాలే బలంగా కనిపిస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఈ పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు చిరు వ్యాపారులకు ఆర్టీసీ బస్సులే ప్రధాన ఆధారం. ప్రభుత్వం, జేఏసీ నేతల మధ్య ప్రతిష్టంభన కొనసాగితే రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించి ఆర్థిక కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, కార్మికులకు ఆమోదయోగ్యమైన హామీలు ఇచ్చి సమ్మెను విరమింపజేయాలని ప్రజలు కోరుతున్నారు. బుధవారం ఉదయం బస్సులు రోడ్డెక్కుతాయా లేదా అన్నది ప్రస్తుతం ప్రభుత్వ తదుపరి చర్యలపైనే ఆధారపడి ఉంది.

# ఢిల్లీ పర్యటనపై హరీశ్ రావు వివరణ

- సీఎం రేవంత్‌పై విమర్శలు
- కేసీఆర్ ఆదేశాలతోనే ఢిల్లీకి వెళ్లినట్లు స్పష్టం
- కాళేశ్వరం, ఓటుకు నోటు కేసులపై న్యాయవాదులతో చర్చ
- సీఎంవో లీకులపై ఆరోపణలు



హైదరాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తన ఢిల్లీ పర్యటనపై వివరణ ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే తాను, వినోద్ కుమార్ తదితరులు ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వేస్తున్న అక్రమ కేసులను ఎదుర్కోవడానికే ఈ పర్యటన జరిగిందని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన కేసులపై ఢిల్లీలో న్యాయవాదులతో చర్చలు జరిపినట్లు హరీశ్ రావు వెల్లడించారు. న్యాయపరమైన అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.అయితే తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చి, మీడియాలో అర్థం లేని వార్తలు ప్రచారం చేయించారని ఆరోపించారు. విషయం ఉన్నవారు ఇలాంటి చర్యలకు పాల్పడరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణకు రానుందని, ఆ కేసుపై కూడా న్యాయవాదులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం తరఫున సరైన న్యాయవాదిని నియమించలేదని విమర్శించారు.నిందితుల తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారని, రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాజకీయంగా రెండు వైపులా తిరుగుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. కేసీఆర్ సభలతో ప్రజల మద్దతు స్పష్టమైందని, జగిత్యాల సభను లక్షలాది మంది వీక్షించారని, రేవంత్ సభకు తక్కువ స్పందన లభించిందని పేర్కొన్నారు.

# రూ.250 కోట్లు దోచేసిన ముఠా


- రైతులను మోసం చేసిన భారీ కుంభకోణం..
- మంచి వడ్డీ పేరుతో రైతులను వలలోకి దింపిన నిందితులు
- 25 గ్రామాలకు చెందిన 3 వేల మందికి పైగా బాధితులు
- న్యాయం కోరుతూ ఆందోళనకు దిగిన రైతులు



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులను లక్ష్యంగా చేసుకుని జరిగిన భారీ మోసం వెలుగులోకి వచ్చింది. మంచి వడ్డీ ఇస్తామని నమ్మబలికి సుమారు రూ.250 కోట్లను కాజేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.బాధితుల వివరాల ప్రకారం, ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్ పేరిట ఇట్యాల సాయిబాబా ప్రధాన నిందితుడిగా ఈ మోసానికి పాల్పడ్డాడు. అతనితో పాటు పలువురు కలిసి రైతులను లక్ష్యంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా మోసం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ ధరలో భూములు ఇప్పిస్తామని, పెట్టుబడులకు అధిక వడ్డీ ఇస్తామని చెప్పి గ్రామాల్లో ప్రచారం చేశారు. నాగర్ కర్నూల్, కొల్హాపూర్ ప్రాంతాలకు చెందిన సుమారు 25 గ్రామాల్లో ఈ ముఠా తిరుగుతూ రైతులను నమ్మించింది. ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయిన రైతులు తమకు వచ్చిన నష్టపరిహారం డబ్బును పెట్టుబడిగా పెట్టారు. ఈ క్రమంలో దాదాపు 3 వేల మంది రైతుల నుంచి రూ.250 కోట్ల వరకు సొమ్మును సేకరించినట్లు తెలుస్తోంది. కొంతకాలం తర్వాత నిందితుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రైతులు మోసపోయామని గ్రహించారు. న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించగా, నిందితుల ఆస్తులను జప్తు చేసినట్లు సమాచారం. అయితే తమ డబ్బులు తిరిగి రావాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నిందితుల్లో ఒకరైన ధనుంజయ్ నివాసం ముందు సుమారు 300 మంది బాధితులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమ కష్టార్జిత డబ్బులను వెంటనే తిరిగి ఇవ్వాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధితులకు మద్దతుగా స్థానిక నాయకులు కూడా స్పందించారు. రైతులకు చట్టపరమైన రక్షణ ఉన్నప్పటికీ, ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధితులకు పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటన రైతుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములు కోల్పోయి, భవిష్యత్తుకు ఆధారంగా భావించిన డబ్బును కోల్పోవడం వల్ల ఆర్థికంగా కష్టాల్లో పడ్డామని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టగా, నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# అనుమానం రాక్షసంగా మారింది

- భార్యా కుమార్తెను తగులబెట్టిన భర్త
- గ్యాస్ ప్రమాదంగా నాటకం.. పోలీసుల విచారణలో వెలుగులోకి నిజం
- పెట్రోల్ పోసి హత్య చేసిన శ్రీనివాస్ అరెస్ట్
- మేడ్చల్ జిల్లాలో హృదయ విదారక ఘటన



మేడ్చల్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): అనుమానం అనే విషబీజం ఒక కుటుంబాన్ని నాశనం చేసిన విషాద ఘటన మేడ్చల్ జిల్లాలో చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త తన భార్య, కన్నకుమార్తెపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేశాడు. అనంతరం గ్యాస్ సిలిండర్ పేలిందని నాటకం ఆడినా, పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది.పోలీసుల వివరాల ప్రకారం, లావణ్యకు వడ్డే శ్రీనివాస్‌తో 2012లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. హమాలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీనివాస్, మొదట్లో సంతోషంగా ఉన్నప్పటికీ కాలక్రమేణా భార్యపై అనుమానం పెంచుకున్నాడు. అదే వారి కుటుంబానికి శాపంగా మారింది.ఇదే సమయంలో, కుటుంబానికి చెందిన ఒక పరిచయస్తుడు తీసుకున్న రూ.2 లక్షల అప్పు కారణంగా దంపతుల మధ్య విభేదాలు మరింత పెరిగాయి. ఈ అంశం చుట్టూ గొడవలు జరుగుతుండగా, శ్రీనివాస్ తన భార్యపై అనుమానాలను మరింతగా పెంచుకున్నాడు.ఇటీవల రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన శ్రీనివాస్, తన కుమారుడిని మరో గదిలో పడుకోబెట్టి, తెల్లవారుజామున గాఢ నిద్రలో ఉన్న భార్య లావణ్య, కుమార్తె పావనిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం బయటకు వచ్చి గ్యాస్ సిలిండర్ పేలిందని కేకలు వేస్తూ తప్పించుకోవడానికి ప్రయత్నించాడు.మంటలను గమనించిన స్థానికులు వెంటనే వచ్చి బాధితులను రక్షించి ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ తల్లి, కుమార్తె మరణించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మరణానికి ముందు ఇచ్చిన వాంగ్మూలంలో బాలిక తన తండ్రే పెట్రోల్ పోసి నిప్పంటించాడని చెప్పడంతో పోలీసుల అనుమానం బలపడింది. ఘటన స్థలంలో పెట్రోల్ వాసన రావడం, నిందితుడి చేతులపై గాయాలు ఉండడం వంటి ఆధారాలతో పోలీసులు విచారణ చేపట్టి అసలు నిజాన్ని బయటపెట్టారు.నిందితుడు శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కుటుంబంలో అనుమానం, అవిశ్వాసం ఎంతటి ఘోర పరిణామాలకు దారితీస్తుందో ఈ ఘటన స్పష్టం చేస్తోందని పోలీసులు పేర్కొన్నారు.



# రీల్స్ మోజు ప్రాణంతీసింది

- స్టంట్ చేస్తూ బాలుడి దుర్మరణం
- నాచారంలో విషాదం
- బాల్కనీపై స్టంట్ చేస్తూ కిందపడ్డ 14 ఏళ్ల బాలుడు
- సోషల్ మీడియా వ్యామోహంపై ఆందోళన



హైదరాబాద్, ఏప్రిల్ 21 (మనప్రజాప్రతినిధి): సోషల్ మీడియా రీల్స్ వ్యామోహం మరో ప్రాణాన్ని బలి తీసుకుంది. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి వేదికలలో గుర్తింపు పొందాలని ఆశించిన 14 ఏళ్ల బాలుడు మిథున్ ప్రమాదకర స్టంట్ ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయాడు. నాచారం ప్రాంతంలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ సమీపంలోని బస్తీలో నివసిస్తున్న మిథున్ తన ఇంటి బాల్కనీ రెయిలింగ్‌పై ఫీట్స్ చేయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో సంతులనం కోల్పోయి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి.అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మిథున్ మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.సోషల్ మీడియాలో ప్రసిద్ధి కోసం యువత ప్రమాదకర స్టంట్లకు పాల్పడటం పెరుగుతున్నందున నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలపై మరింత పర్యవేక్షణ వహించాలని సూచిస్తున్నారు.ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రీల్స్ కోసం ప్రాణాలను పణంగా పెట్టడం తప్పని, జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. ఈ ఘటన యువతకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో బాధ్యతాయుత దృక్పథం అవసరమని సూచించారు